




# కరపత్రం

SINCE 2014

సోమవారం డిసెంబర్ 29 2025 | సంపుటి : 2 | సంచిక : 85 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4






# నీటిపారుదలశాఖ అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

## శాసనసభ సమావేశాల ముందు కీలక భేటీ

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు హాజరు
- నదీ జలాల వాటాపై చర్చ
- ఏపీతో జల వివాదాలపై ఆరా
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ప్రత్యేక దృష్టి
- ప్రాజెక్టుల పురోగతిపై వివరాల సేకరణ
- గురువారం ప్రజెంటేషన్‌పై చర్చ

హైదరాబాద్:
రేపటి నుంచి తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై సమీక్ష చేపట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు ఈసమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర?యాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిర?యాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు.. ఇలా అన్ని వివరాలు తీసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్..

# ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక



- 29 నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు
- ఎజెండా చూసి వ్యూహం: కేసీఆర్
- ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక
- బంజారాహిల్స్ నివాసానికి చేరిక
- పాలమూరు-రంగారెడ్డి అంశంపై పోరాటం
- అసెంబ్లీతో పాటు క్షేత్రస్థాయిలో ఉద్యమం
- కాంగ్రెస్‌పై కేసీఆర్ విమర్శలు
- సీఎం రేవంత్ కౌంటర్
- సభలు హాట్‌హాట్‌గా మారే ఛాన్స్

హైదరాబాద్:
అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర?యించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని.. అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీటుగా బదులిచ్చారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. దీంతో.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి

హైదరాబాద్:
శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే.. కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు నిర్వహించిందన్నారు. "సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. మేం ఇచ్చిన అజెండాను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. సభను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది. ఎన్ని రోజులైనా సభ నడుపుతామని.. చివరికి ఒక్క రోజుతో ముగిస్తారు. కనీసం 15రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారు. రెండేళ్లు దాటినా.. అసెంబ్లీలో ఒక్క హౌస్ కమిటీ వేయలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.



## రూపాయి తీసుకుని 10 పైసలే ఇస్తుండ్రు

# - కేంద్రంపై మంత్రి వివేక్ ఫైర్

- » నిధుల కేటాయింపులో తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ
- » కాంగ్రెస్ హయాంలో ఆర్థిక సంస్కరణలతో ప్రజలకు లబ్ధి
- » పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ హయాంలో పరిశ్రమల విప్లవం
- » ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్ర
- » నరేగా నుంచి గాంధీ పేరు తొలగించడం సరికాదు
- » నరేగాలో కేంద్ర నిధుల వాటా తగ్గింపు
- » పేదలకు నష్టం, ఉపాధి కోల్పోయే ప్రమాదం

2లో

హైదరాబాద్:
రాష్ట్రం నుంచి కేంద్రానికి రూపాయి పన్నుల రూపంలో వెళితే.. మనకు కేవలం పదిపైసలే ఇస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. నిధుల కేటాయింపులో తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఫైర్ అయ్యారు. గాంధీ భవన్లో మంత్రి వివేక్ మాట్లాడుతూ..




## ఐబొమ్మ రవి కేసులో మరో బిగ్ ట్విస్ట్

హైదరాబాద్:
ఐబొమ్మ రవి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రహ్లాద్ అనే వ్యక్తి డాక్యు మెంట్లు ఇమంది రవి దొంగిలించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రహ్లాద్ వెల్లేల పేరిట ఇమంది రవి.. పాన్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్లు తేలింది.బెంగుళూరు నుంచి ప్రహ్లాద్‌ను పోలీసులు పిలిపించారు. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే ప్రహ్లాద్‌ను పోలీసులు విచారించారు. రవి ఎవరో తనకు తెలియదని ప్రహ్లాద్ పోలీసులకు చెప్పాడు. అయితే, ప్రహ్లాద్ తన రూమ్ మేట్ అని గతంలో రవి.. విచారణలో చెప్పిన సంగతి తెలిసిందే.

2లో..

# క్యాబా.. కోర్టా..?

## న్యూఇయర్ వేళ మందుబాబులకు సీపీ సజ్జనార్ మాస్ వార్నింగ్

- డ్రింక్ చేస్తే స్టీరింగ్‌కు సలాం - క్యాబ్ ఎక్కండి
- 'క్యాబా.. కోర్టా?' అంటూ ప్రశ్న
- డ్రంక్ అండ్ డ్రైవ్‌కు జీరో టాలరెన్స్
- హద్దులు మీరిస్తే కఠిన చర్యలు
- 'మా డాడీ ఎవరో?' అంటే ఇక కుదరదు
- పరపతి కాదు.. చట్టమే ముఖ్యం
- లాయర్ కంటే క్యాబ్ సెర్చ్ మిన్న
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ట్వీట్లు
- వినూత్న అవగాహనకు నెటిజన్ల ప్రశంసలు

2లో



వాస్తవానికి కొత్త సంవత్సరం వస్తోందంటే చాలు.. నగరంలో జోష్ ఎంత ఉంటుందో, పోలీసుల పహారా అంతకు మించి ఉంటుంది. అయితే, ఎప్పుడూ లాఠీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతో సీరియస్‌గా ఉండే పోలీసులు.. ఈసారి పంథా మార్చారు. లాఠీ దెబ్బల కంటే మాటల తూటాలే బలంగా పనిచేస్తాయని భావించారో ఏమో గానీ, హైదరాబాద్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా వినూత్న ప్రచారానికి తెరలేపారు.


2లో..

## ఎర్రవల్లి గోస.. ప్రభుత్వానికి పట్టదా - కవిత

వెల్దండ గ్రామీణం:
తమ గ్రామాలకు ముంపు నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ఎన్నికలు బహిష్కరించి ఆందోళన కొనసాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గోకారం రెవెన్యూ శివారులో నిర్వహించ తలపెట్టిన డీఎల్ఐ జలాశయ నిర్మాణాన్ని నిరసిస్తూ భూనిర్వాసితులు నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలం ఎర్రవల్లి గ్రామంలో చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం 27వ రోజుకు చేరాయి. జాగృతి జనంబాటలో భాగంగా దీక్ష శిబిరాన్ని కవిత సందర్శించి సంఘీబావం ప్రకటించారు.


2లో..

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన


కొండాపూర్‌లోని పబ్‌లో ఈగల్ బృందం సోదాలు..

# 8 మందికి డ్రగ్ పాజిటివ్


మిగతాది 2లో

## జీహెచ్‌ఎంసీ పునర్విభజన..

# కమిషనరేట్లలోనూ మార్పులు!




హైదరాబాద్:
జీహెచ్‌ఎంసీ పునర్విభజన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్లలోనూ మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. మూడు కమిషనరేట్లను 12 జోన్‌లుగా విభజించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో 6, సైబరాబాద్‌లో 3, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3 జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ కమిషనరేట్‌లో శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్‌లు కలిసే అవకాశముంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం దాని పరిధిలోకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# క్యాబా.. కోర్టా..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ నగరం అంతటా న్యూఇయర్ జోష్ నెలకొంది.. డిసెంబర్ 31వ తేదీ నాడు.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఇప్పటికే చాలా మంది ప్రిపేర్ చేసుకుంటున్నారు.. ఈ క్రమంలో న్యూఈయర్ సెలబ్రేషన్స్ వేళ నగరంలో మద్యం తాగి వాహనాలు నడిపే మందుబాబులకు, ఆకతాయిలకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. డిసెంబర్ 31 రాత్రి పార్టీల పేరుతో హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని.. వేడుకలను చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోకుండా జాగ్రతగా ఉండాలంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. 'క్యాబ్' ఎక్కుతారా.. 'కోర్టు' మెట్లెక్కుతారా? అంటూ సజ్జనార్ ప్రశ్నించారు.. దీనికి సంబంధించిన ట్వీట్ లు నెట్టింట వైరల్ అయ్యాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తన ఎక్స్ ఖాతాలో చేసిన మూడు వేర్వేరు ట్వీట్లు ఇప్పుడు మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.. అలాగే.. జాగ్రత్త అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నాయి..

### 'లాయర్'ను వెతకడం కంటే.. గూగుల్‌లో 'క్యాబ్'ను వెతకడం మిన్న!

సాధారణ హెచ్చరికలకు భిన్నంగా, పక్కా హైదరాబాదీ యాసలో సీపీ సజ్జనర్ చేసిన ట్వీట్ యువతను ఆకర్షిస్తోంది. "మియా.. డ్రింక్ చేశావా? అయితే స్టీరింగ్‌కు సలాం కొట్టి క్యాబ్ ఎక్కు" అంటూ స్నేహపూర్వకంగా చెబుతూనే.. "గూగుల్‌లో లాయర్ కోసం వెతకడం కంటే, క్యాబ్ కోసం వెతకడం మంచిది" అని చురకలంటించారు. చలాన్లు, జైలు శిక్షలకు అయ్యే ఖర్చుతో పోలిస్తే క్యాబ్ ఖర్చు చాలా తక్కువని, సంబరాలను బాధ్యతయుతంగా జరుపుకోవాలని హితవు పలికారు. లేదంటే 'యాక్షన్ గ్యారెంటీ' అని తేల్చిచెప్పారు.

### 'మా డాడీ ఎవరో తెలుసా?' అంటే.. ఇక కుదరదు!

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడగానే చాలామంది యువకులు పోలీసుల మీద ప్రతాపం చూపిస్తుంటారు. "మా డాడీ ఎవరో తెలుసా? మా అంకుల్ ఎవరో తెలుసా?" అంటూ పరపతిని వాడే ప్రయత్నం చేస్తుంటారు. దీనికి సీపీ సజ్జనర్ తనదైన శైలిలో చెక్ పెట్టారు. "మీ పరపతి గురించి మా ఆఫీసర్లను అడగొద్దు.. మీ ప్రైవసీని మేము గౌరవిస్తాం.. వాహనం పక్కన పెట్టి, డేట్ వచ్చాక కోర్టులోనే పరిచయం చేసుకుందాం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పరపతి ఎంత ఉన్నా, చట్టం ముందు అందరూ సమానమేనని, తాగి బండి నడిపితే 'జీరో టాలరెన్స్' మాత్రమే ఉంటుందని ఈ ట్వీట్ ద్వారా స్పష్టం చేశారు.

### వినూత్న అవగాహనపై నెటిజన్ల ప్రశంసలు

కేవలం జరిమానాలతో భయపెట్టడమే కాకుండా, ఇలా హాస్యం, వ్యంగ్యం మేళవించి యువతకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిస్తున్న పోలీసుల తీరుపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. సీపీ సజ్జనర్ చేసిన ఈ ట్వీట్లు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మొత్తానికి న్యూ ఇయర్ వేళ మందుబాబులు ఒళ్లు దగ్గర పెట్టుకోకపోతే.. కొత్త సంవత్సరం కోర్టు మెట్లెక్కాల్సి వస్తుందని సజ్జనర్ తనదైన శైలిలో గట్టిగానే హెచ్చరించారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

**- జంతుబలులతో ఉన్మాదం**
**- బర్త్‌డే రోజు ఇదేనా చేసేది**
**- ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు**
**- రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు**
**- హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక**

రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు.
రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

# నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం

**- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్**
**- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు**
**- సీఎం చంద్రబాబు కీలక సూచనలు**

జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

# పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్

మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల **17**న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి **43** గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి **43** గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ **19**న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మాణిక్‌నాయక్ తండాలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం కడపల్ విఠల్‌నాయక్ తండాకు చెందిన వడితే కావేరి (23), నిజాంపేట్ మండలంలోని మాణిక్ నాయక్ తండాకు చెందిన సభావత్ శ్రీకాంత్ ప్రేమించుకున్నారు. ఈ విషయాన్ని ఇరువురూ తమ కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. తమకు వివాహం జరిపించాలని కోరారు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో సొంత గ్రామాలను వీడి హైదరాబాద్ వెళ్లి ఎల్బీనగర్‌లో సహజీవనం ప్రారంభించారు. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో వడితే కావేరి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.
ప్రియుడే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శనివారం రాత్రి ఇంటికి తీసుకువెళ్లే క్రమంలో శ్రీకాంత్ ఇంటి ముందు ఉంచి యువతి బంధువులు ఆందోళన చేపట్టారు. యువతి, యువకుడి కుటుంబాల మధ్య రాజీ కుదిర్చేందుకు పెద్ద మనుషులు యత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో కల్హేర్ పోలీసులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కొండాపూర్‌లోని పబ్‌లో ఈగల్ బృందం సోదాలు.. 8 మందికి డ్రగ్ పాజిటివ్

మొదటి పేజీ తరువాయి

కొండాపూర్‌లోని క్వేక్ ఎరీనా పబ్‌లో ఈగల్ బృందం సోదాలు నిర్వహించింది. డ్రగ్స్ తీసుకుంటూ 8మంది పోలీసులకు చిక్కారు. మొత్తం 14 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. 8 మందికి పాజిటివ్ వచ్చిందని పోలీసులు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా క్వేక్ ఎరీనా పబ్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ప్రముఖ డీజే ఆర్బాట్స్‌తో కాన్సర్ట్ నిర్వహించారు. ఈ క్రమంలో సైబరాబాద్ పోలీసులతో కలిసి పలు బబ్బుల్లో ఈగల్ బృందం తనిఖీలు నిర్వహించింది. డ్రగ్స్ కేసుల్లో 10 రోజుల్లో 27 మందిని ఈగల్ బృందం అరెస్ట్ చేసింది. అరెస్టయిన వారిలో ఐదుగురు విదేశీ మహిళలు సహా 17 మంది వినియోగదారులు ఉన్నారు. నిందితుల వద్ద నుంచి 68 గ్రాముల కొకైన్, 50.5 గ్రాముల ఎండీఎంఏ, 382 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

# రూపాయి తీసుకుని 10 పైసలే ఇస్తుండ్రు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఎకనామిక్స్ రిఫామ్స్?తోనే ప్రజలకు లబ్ధి జరిగిందని తెలిపారు. మాజీ ప్రధాన మంత్రులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ హయాంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పబ్లిక్ సెక్టార్?లో విప్లవాత్మక మార్పులు తెచ్చి పరిశ్రమలు స్థాపించిందే కాంగ్రెస్ అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్నినీరు గార్చేందుకే కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం సరికాదన్నారు. నరేగాలో కేంద్రం ఇచ్చే నిధుల వాటాను తగ్గించడం ద్వారా ఆపథకాన్ని నీరుగార్చుతుందన్నారు.. దీంతో పేదలకు తీవ్ర నష్టం కలుగుతున్నారు. ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లిన నెహ్రూ కుటుంబపై బీజేపీ విమర్శలు చేయడం కరెక్ట్ కాదన్నా రు. దేశంలో మత సామరస్యం కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అన్ని మతాలను సమానంగా చూస్తుందన్నా రు. జనవరి 5 నుంచి కేంద్రానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు.

# ఎర్రవల్లి గోస.. ప్రభుత్వానికి పట్టదా

మొదటి పేజీ తరువాయి

తమ న్యాయమైన సమస్య పరిష్కారం కోసం పంచాయతీ ఎన్నికలను బహిష్కరించి, దీక్షలు చేస్తున్నా.. ఎన్నికల సంఘం కానీ ఇటు అధికార యంత్రాంగం పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పందన రాకుంటే ఆందోళన ఉద్ధ ృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఎర్రవల్లి ప్రజలు ఓటు వేయకుండా న్యాయం కోసం పోరాటం చేస్తుంటే ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఇటు వైపు చూడకపోవడం దారుణమని విమర్శించారు.

# ఐబొమ్మ రవి కేసులో మరో బిగ్ ట్విస్ట్

మొదటి పేజీ తరువాయి

తన పేరుతో రవి పాన్, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసి షాక్‌కు గురయ్యానంటూ ప్రహ్లాద్.. పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. రేపటితో(డిసెంబర్ 29, సోమవారం) ఐబొమ్మ రవి కస్టడీ ముగియనుంది.
కాగా, ఆంధ్రప్రదేశ్ వైజాగ్‌వాసి అయిన ఇమ్మడి రవి.. ఐబొమ్మ, బప్పం అనే వెబ్‌సైట్లతో సినీ పైరసీకి పాల్పడ్డాడు. ఇటు పైరసీతో పాటు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసి కోట్లకు పడగలెత్తాడు. ఇందుకు కరేబియన్ దీవులను ఎంచుకుని అక్కడి నుంచి సర్వర్లు, థర్డ్ పార్టీ ద్వారా వ్యవహారం నడిపించాడు. పలు విడతలుగా జరుపుతున్న విచారణలో రవి నుంచి పోలీసులు కీలక సమాచారాన్నే రాబడుతున్నారు.
సినిమాను బొమ్మగా పిలుస్తారు కాబట్టే ఐబొమ్మ అని పేరు పెట్టానని.. బలపం కాస్త బప్పం అయ్యిందని.. ఇలా పలు ఆసక్తికర సంగతులను రవి వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే.. స్క్రీన్ రికార్డింగ్ ద్వారా ఓటీటీ కంటెంట్‌ను సైతం పైరసీ చేయగలిగానంటూ కస్టడీ విచారణలో సైబర్ పోలీసులకే రవి అత్యాధునిక టెక్నాలజీ పాఠాలను నేర్పించడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు. శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9
లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఇల్లందకుంట కాంగ్రెస్

**- మహాత్మా గాంధీ పేరును ఎంజీరేగా నుంచి తొలగించడంపై తీవ్ర నిరసన**



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 28**
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీరేగా) నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ కరీంనగర్ డీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణకు మూల స్తంభంగా నిలిచిందని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వేచ్ఛా భారతదేశాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందని పేర్కొన్నారు.

భారత రాజ్యాంగ రూపకల్పన, సార్వత్రిక ఓటు హక్కు అమలు, సెక్యులరిజం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ప్రజాస్వామ్య మూల్యాలను దేశంలో బలంగా పాతిపెట్టిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చారిత్రక చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు.

ప్రత్యేకంగా

- **భూ సంస్కరణలు**
- **మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీరేగా)**
- **జాతీయ ఆహార భద్రత చట్టం**
- **విద్య హక్కు చట్టం (ఆర్ టీ ఇ)**

వంటి చట్టాలు దేశ పేద ప్రజలకు భరోసాగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్న నేటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఆలోచనా విధానం ఇప్పటికీ అత్యంత ప్రాసంగికమైందని అభిప్రాయపడ్డారు.

అనంతరం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎంజీరేగా నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా మహనీయులను అవమానించే దుశ్చర్యకు పాల్పడిందని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలతో దేశ గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఎంజీరేగా నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి, గౌరవం, న్యాయమైన వేతనం, సకాలంలో పరిహారం లభించే హక్కు కోసం కాంగ్రెస్ పార్టీ సమిష్టిగా పోరాడుతుందని తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడకపోతే ప్రజలే బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పాత్ర అనివార్యమని మరోసారి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కళ్లెం సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముష్కే కుమార్ ఉప సర్పంచ్, ఆరెల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెద్ద శివకుమార్, ధర్మకర్తలు కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, ఎండి అజ్గర్, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు, సరిగుమ్ములా సదానందం, పెరుమండ్ల రవికుమార్, మారపల్లి సుజన్ బాబు, ఆరే రమేష్ రెడ్డి, మంకుఐలయ్య, భోగం పృథ్వీరాజ్, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, తాడెం దిలీప్, మారెపల్లి సదయ్య, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, కంచర్ల రవి, బెల్లం ఐలయ్య, నల్లగొండ నరేష్, జక్కు కుమారస్వామి, మాచర్ల శ్రీనివాస్, పరకాల మురళి, బీన వేణిమైపాల్ యాదవ్, గొట్టే రాజశేఖర్, భోగం చిరంజీవి, డిష్ రాజు, భోగం సాయిరాం, నేరెళ్ల సచిన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా విలువలకు నిదర్శనంగా అమ్మ ఫౌండేషన్ సేవలు

**- మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి**



**కరపత్రం ప్రతినిధి వీణవంక డిసెంబర్ 28**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల కాంతమ్మ గారు అనారోగ్య కారణాలతో ఏడు రోజుల క్రితం కన్నుమూశారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆమె మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ కష్ట సమయంలో మృతురాలి కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యతను స్వయంగా ముందుకు తీసుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి మానవతా దృక్పథంతో సహాయ కార్యక్రమం చేపట్టింది.

ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాసులు స్పందించి, తేది : 28-12-2025 (ఆదివారం) రోజున ఫౌండేషన్ సభ్యులందరితో కలిసి మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సహాయం కేవలం ఆహార సహాయమే కాకుండా, మానసిక ధైర్యాన్ని కలిగించేలా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాసులు మాట్లాడుతూ, గోనెల కాంతమ్మ గారి భర్త గోనెల మొండయ్య గారు గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందారని తెలిపారు. చిన్నా-పెద్దా తేడా లేకుండా గ్రామస్తుల అవసరాలకు స్పందిస్తూ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా, అవసర సమయంలో అందరికీ తోడుగా నిలిచిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు.

అలాగే ఇలాంటి సేవాభావం కలిగిన కుటుంబం నేడు ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయంలో సమాజం మొత్తం వారి వెంటే ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని దాతలు, సానుభూతి గల వ్యక్తులు ముందుకు వచ్చి మృతురాలి కుటుంబానికి తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం, నిత్యావసర వస్తువుల సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అమ్మ ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామంలో సేవా కార్యక్రమాలకు అంకితభావంతో పనిచేస్తున్న అమ్మ ఫౌండేషన్ ఇలాంటి సందర్భాల్లో ముందుండి సహాయం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, మానవతా విలువలే లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల సాయిచరణ్, గోనెల అఖిల్, దూలం రాజయ్య, కొలిపాక పోచలింగం, గోనెల అరవింద సాయి, రాయణవేణి చిన్న అనిల్, రాయణవేణి కుమార్, రాయణవేణి సతీష్, గుమ్మడి అఖిల్, రాయణవేణి రాజు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని, అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# పంట పొలంలో విద్యుత్ స్తంభాలు బాగు చేయండి

**-రైతుల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా..?**

**కరపత్రం ప్రతినిధి అందోలు**
సంగారెడ్డి జిల్లా లోని పుల్కల్ మండల కేంద్రం లో పుల్కల్ గ్రామానికి చెందిన మన్నే మల్లమ్మ విఠల్ అనే రైతు భూమి సర్వే నంబర్ 111/ఆ లో 2.0200 రెండు ఎకరాల రెండు



గుంటల పొలంలో విద్యుత్ స్తంభాలు పంట పొలంలో పక్కకు వంగడంతో పంట వేయడానికి ఇబ్బందికరంగా మారిన కరెంటు స్తంభాలకు సిమెంటు రాలిపోయి ఇన్ఫోసికులు తేలడంతో వర్షాకాలంలో వరి పంటలో వేసినంక పొలంలో దిగితే కరెంట్ షాక్ కొట్టడంతో రైతు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు విద్యుత్ అధికారుల తీరుపై స్థానిక రైతులు మండిపడుతున్నారు. విద్యుత్ అధికారులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులు మన్నే మల్లమ్మ మన్నే నర్సమ్మ మన్నె పోచయ్య మన్నె విఠల్ మన్నె సోమేశ్వర్ తెలిపారు

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 28**
ప్రధాని నరేంద్ర మోడీ మానస పుత్రిక మన్ కీ బాత్ 129 వ సంచికను 17వ డివిజన్ 162 బూతులో శక్తి కేంద్రం ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వీక్షించారు. ప్రధాని తన ప్రసంగములో పలు అంశాలపైమాట్లాడిన తీరు ప్రశంసనీయమని, భారత దేశ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో దేశంలో అనేక రంగాలలో ఇంకా అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని కోరారు .మన్ కీ బాత్ కార్య క్రమాన్ని పశ్చిమ జోన్ కన్వీనర్ జాడిబాల్ రెడ్డి, బూత్ నాయకులు ఈ రెడ్డి తిరుమల్ రెడ్డి, రాచకొండ సోమ శేఖర్, ఖచ్చు మధు, చందు గౌడ్, రామ్ రెడ్డి పాల్గొనీ వీక్షించారు

# దుబ్బాక పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ దేవాలయంలో ఈనెల 30 తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన - దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 28**
సిద్దిపేట జిల్లాదుబ్బాక పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ దేవాలయంలో ఈనెల 30న జరగనున్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన క్యూలైన్లు,తాగునీటి సదుపాయం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేవాలయం మరియు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారువైకుంఠ ఏకాదశి రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్నందున భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, పోలీస్, మున్సిపల్,



విద్యుత్ శాఖ మరియు ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల పార్కింగ్, రాకపోకల నియంత్రణ విషయాల్లో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితులనుఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శ్రీ బాలాజీ దేవాలయానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే దేవాలయంలో నిర్వహించిన భగవద్గీత పారాయణంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, వారి ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యాన్ని కొనియాడారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు, దేవాలయ కమిటీ, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
న్యూ ఢిల్లీలో ఈ నెల 12న జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్ లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ వారిచే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్- 2025 అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పూల మాల మరియు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్షపై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరికి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్ మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ సురేష్, పోయిల రవి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీహరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ అత్తరుదిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మొబిన్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 30న రాముని గుండాల కొండపై ముక్కోటి ఏకాదశి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
రాముని గుండాలా కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 30న ద్వీదశాబ్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాముని గుండాల కొండ, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాస్థానం, శ్రీరామ పాద క్షేత్ర స్వయంభువు ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి తెలిపారు. మంగళవారం ఉదయం స్వామీ వారి ఉత్తర ద్వారా దర్శనం, సుదర్శన హోమం, శ్రీదేవి



భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం, కొండపై పల్లాకీ సేవా ద్వారా కోలాటం, భజన కీర్తనలతో ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. శ్రీనివాస కళ్యాణోత్సవంలో ప్రత్యేక రుసుము అంటూ ఏమి లేదని, జంటలు మంగళహారతి, పూజ సామాగ్రితో పాల్గొనాలని ఆయన కోరారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
సోమవారం డిసెంబర్ 29 2025

# పారిశుధ్య కార్మికులకు, నిరుపేద కూలీలకు దుప్పట్ల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
గురువర్యుల ప్రథమ వర్ధంతి సందర్భంగా గురుభక్తిని చాటుకున్న శిష్యుడు.



కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ బ్రహ్మశ్రీ గారోజు రంగాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం గోదావరిఖని లక్ష్మినగర్ లేబర్ అడ్డా వద్ద 320జీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహరాజుల కోదండరామ్ రమాదేవి దంపతుల చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు మరియు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ టాక్స్ రంగంలో మెలకువలు నేర్పిన గురువును మర్చిపోకుండా ప్రథమ వర్ధంతి రోజున గురువు జ్ఞాపకార్థం ఇంత మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మినగర్ ప్రెసిడెంట్ లయన్ అనుగం క్రిష్ణమూర్తిని, వారి టీంను అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మినగర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఆవునూరి శంకర్, ట్రెజరర్ చొక్కారపు వెంకటేశ్వర్లు, చొక్కారపు కాశీనాథం, బంక రామస్వామి, రాజేందర్, నార్ల ప్రసాద్, ఇతర క్లబ్ అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్ కుమార్, వడ్లకొండ ఎల్లప్ప, సీనియర్ సభ్యులు చావ్లా, మల్లిఖార్జున్, గోపాల్ రావు, కోదాటి ప్రవీణ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రవి సుమన్ కు ఆత్మీయ సన్మానం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందిన రవి సుమన్ ను తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున సన్మానించారు. గోదావరిఖనికి చెందిన రేడియం శ్రీనివాస్ సుపుత్రుడు రవి సుమన్ ఇటీవల పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ లో జాయిన్ అయిన కొద్ది మాసాలలోనే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్ షార్ట్ ఫిలిం కాంటెస్టో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి తీసిన లఘు చిత్రానికి అవార్డు అందుకన్నారు. అవార్డును పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మతల మండలి పెద్దపల్లి శాఖ అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్, గాంధీగిరి వార్తల చైర్మన్ దయానంద్ గాంధీ, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టే మహేష్, నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బిఎన్ క్రియేషన్ అధినేత బడికిల గణేష్, కళాకారిణి జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవీ రాజు న్యూ ఇండియా పార్టీ, సీనియర్ కళాకారులు వాసు, కుమార్, లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, రేడియం శ్రీనివాస్, వి6 శంకర్, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్లబకాయిలు వెంటనే చెల్లించాలి

**– ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన బిజెపి సెల్ నాయకులు**

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 28**
మార్చ్2024 నుండి ఉద్యోగ విరమణ చెందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర సెల్ కో చైర్మెన్ నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా సెల్ నాయకులు గంటల నరసింహారెడ్డి, బొంగోని పరుశురాం, సంధి మోహన్ రెడ్డి, కర్ర ప్రభాకర్ రెడ్డి, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.
సోమవారం నుండి జరుగుచున్న శాసనసభ సమావేశంల్లో ఉపాధ్యాయ , పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఉపాధ్యా య, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు రావలసిన,ఐదు డిఏలు, పి ఆర్ సి, మార్చ్ 24 నుండి విరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలను ఇప్పించడానికి శాసనమండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని తమ ప్రకటనలో తెలిపారు .

# విధుల్లో మానవత్వం..

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్‌ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇన్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.



# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఆదివారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో బాధిత కుటుంబాలకు ఊరట

**కరపత్రం ప్రతినిధి వీణవంక డిసెంబర్ 28**
వీణవంక మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.5.71 లక్షల ఆర్థిక సహాయం వీణవంక మండలంలోని పలు గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా కీలకమైన ఆర్థిక సహాయం అందించింది. ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తులు చేసుకున్నారు. బాధితుల పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసింది.
ఈ సహాయంలో భాగంగా వీణవంక మండలంలోని 11 గ్రామాలకు చెందిన మొత్తం 15 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 71 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల ముఖాల్లో ఆనందం, ఆశ స్పష్టంగా కనిపించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



ఈ సందర్భంగా మాట్లాడిన ఒడితల ప్రణవ్ బాబు, పేద ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులు పెద్ద ఊరటగా మారాయని తెలిపారు. అవసరమైన ప్రతి అర్హుడైన బాధితుడికి ప్రభుత్వ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల కోసం పని చేయడమే తన రాజకీయ జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని పాలన కొనసాగిస్తోందని అన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ కోసం ప్రజలు ఎన్నో చుట్టాలు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం పారదర్శకంగా, వేగంగా సహాయం అందుతోందని అన్నారు. ఈ ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు ప్రాణాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఈ చెక్కులు కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించే ప్రభుత్వం మాత్రమే ఇలాంటి సహాయాన్ని అందించగలదని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచులు గెల్లు శ్రీనివాస్, శ్రీ రామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, పార్లపల్లి రమేష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పల్లెర్ల కిరణ్, అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రాచపల్లి సంపత్, ఎల్కపల్లి లక్ష్మణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత భరోసా కలిగిస్తున్నాయని, రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ మందికి సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 28**
అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ – రాజ్యాంగ పీఠిక పఠనం – ప్రజాస్వామ్య పరిరక్షణపై ప్రతిజ్ఞలిలి
భారత దేశ రాజకీయ చరిత్రలో ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఎగరేశారు. అనంతరం రాజ్యాంగ పీఠికను సమూహంగా పఠిస్తూ, భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు దేశ సేవే లక్ష్యంగా నిర్విరామంగా పనిచేస్తోందని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. జైలు జీవితం గడిపి కూడా ప్రజాస్వామ్య విలువలను కాపాడిన కాంగ్రెస్ నాయకుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.



అలాగే భారత రాజ్యాంగ రూపకల్పన, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే అమలులోకి వచ్చాయని వివరించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో పని చేస్తామని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పార్టీ శ్రేణులతో ప్రమాణం చేయించారు. ప్రజల పక్షాన నిలబడి పనిచేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధర్మమని అన్నారు.
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని, వాటిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని, సామాజిక సమానత్వాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానమే దారి చూపుతుందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల మరియు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు తోట స్వప్న, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, ఫిషరీస్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివకుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్ర చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగరావ్, ప్రవీణ్ గౌడ్, అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోందని, భవిష్యత్తులో కూడా దేశం, రాష్ట్రం, ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# చదువుల తల్లి సావిత్రీబాయిఫూలే అని తెలుసుకోవాలి

**- మూల సూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన...**
**- అట్టడుగు వర్గాలకు మహనీయుల చరిత్ర చాటి చెప్పాలి**
**- సమసమాజ స్థాపన ఉపన్యాసాలకే పరిమితం అవుతోంది**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**కరపత్రం ప్రతినిధి మంథని డిసెంబర్ 28**
శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపెరిగిపోయి కంప్యూటర్, మొబైల్‌ఫోన్‌లలో ముందుకు సాగుతున్న క్రమంలో మూలసూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ నగర్ లోని CSB ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర– నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 500మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలల నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందని, మీ మేధస్సును పరీక్షించుకోవడానికి ఇదో పరీక్ష అని ఆయన అన్నారు. కంప్యూటర్‌లు, మొబైల్ ఫోన్‌లలో అనేక విషయాలు వింటుంటారని, చూస్తుంటారని, కానీ ఇంకా అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. తాను ఎమ్మెల్యేస్థాయి ఎదిగినా భూమిని విడిచి సాగు చేసినట్లుగా తన ప్రయాణం కొనసాగుతుందని, తన ప్రయాణంలా మీ ప్రయాణం ఉండకూదనే ఆలోచనతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. మహనీయులు ఎవరు వారి చరిత్ర ఏంటనే విషయాలు ఇంకా అనేక మందికి తెలియదని, కులాలు, మతాలు పెరిగిపోతున్న క్రమంలో అలాంటి వాటిని నిర్మూలించాలనే ఆలోచనతో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని ఓ మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఇక్కడకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే సమసమాజం ఏర్పడాలని అనేక మంది గొప్పగా ఉపన్యాసాలు ఇస్తుంటారని, కానీ ఆచరణలో మాత్రం జరుగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనకు నిజమైన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని ఆమె చరిత్ర ఈ సమాజానికి తెలియజేయాలనే ఆలోచనతో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గొప్పగా పోటీలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని, లక్ష బహుమతి ఇచ్చేలా క ృషి చేస్తానని అన్నారు. నిస్వార్థంగా ఎలాంటి బంధుప్రీతి లేకుండా పరీక్షా ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాను తన తల్లిని చూడలేదని, చిన్నతనంలోనే కోల్పోయానని, మీ తల్లి అంబలి, గంజి పోసేదని చుట్టుపక్కల వాళ్లు గొప్పగా చెప్పే వాళ్లని ఆమె సేవకు ప్రతిరూపంగా ఇలాంటి కార్యక్రమాలను తన తల్లిపేరును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహనీయులు జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే చరిత్రను అట్టడుగువర్గాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని వాళ్లే మన వెలుగులు, మన జీవితమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.....